# అత్యధిక మెజార్టీ అందిస్తాం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, ఏప్రిల్ 19 : పార్లమెంట్ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌కు అత్యధిక మెజార్టీ అందించేందుకు కృషి చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రీపురం శ్రీ కృష్ణ కన్వెన్షన్ హాల్‌లో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఉప్పల్ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి జహంగీర్ పాషాతో కలిసి నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించాలని ఆయన సూచించారు. మూడు నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందని, ప్రజలకు వివరించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. డివిజన్ల వారీగా బీఆర్ఎస్ అత్యధిక మెజార్టీ అందించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి జహంగీర్ పాపా మాట్లాడుతూ.. రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ప్రతిఒక్కరూ సైనికులుగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నేమూరి మహేశ్ గౌడ్, పాండాల శివకుమార్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, కనకరాజు గౌడ్, జాండ్ల ప్రభాకర్‌రెడ్డి, కడియాల యాదగిరి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు గిరిబాబు, అనిల్ ముదిరాజ్, బాబు, కడియాల నందకిశోర్, కొల నరేశ్, బాల్‌నర్సింహ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎల్లారెడ్డిగూడ మల్లారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో సన్నాహక సమావేశంలో..

కాప్రా, ఏప్రిల్ 19 : మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం కాప్రా డివిజన్ ఎల్లారెడ్డిగూడ మల్లారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ కాప్రా డివిజన్ నాయకుల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల సందర్భంగా ఐకమత్యంతో ఉండాలనీ, రానున్న ఎన్నికల్లో రాగిడిని భారీమెజార్టీ గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దామని పిలుపు ఇచ్చారు. మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. అందరికీ అందుబాటులో ఉండి, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. కాప్రా డివిజన్ నాయకులు, కార్యకర్తలు భారీ మెజార్టీతో తనను గెలిపించేందుకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి జహంగీర్, ఉప్పల్ బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు బద్రుద్దీన్, డివిజన్ నాయకులు సుడుగు మహేందర్‌రెడ్డి, గిల్బర్ట్, ఇంద్రయ్య, నవీన్ గౌడ్, సరోజ, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాప్రా : మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

## లక్ష మెజార్టీతో గెలుపించుకోవాలి

మేడ్చల్ రూరల్, ఏప్రిల్ 19: మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ రాగిడి లక్ష్మారెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించుకోవాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించి అభ్యర్థి రాగిడి గెలుపే ధ్యేయంగా కృషి చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ తెచ్చిన పార్టీ బీఆర్ఎస్‌ని కొందరు స్వార్థపరులు వీడినంత మాత్రాన ఇబ్బంది లేదని, కార్యకర్తలు పార్టీని వీడలేదన్నారు. తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించి పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, పెంటయ్య, బాల్‌రాజు, హేమంత్‌రెడ్డి, కో -ఆప్షన్ సభ్యుడు దేవేందర్, నాయకులు సత్తిరెడ్డి, బుచ్చయ్యచారి, కృష్ణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

పీర్జాదిగూడ 2వ డివిజన్ బీఆర్ఎస్ నూతన కమిటీ ప్రతినిధులతో మేయర్ వెంకట్‌రెడ్డి

పీర్జాదిగూడ, ఏప్రిల్ 19 : ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మేయర్ అధ్యక్షతన నిర్వహించిన నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో 2వ డివిజన్ బీఆర్ఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ నూతన అధ్యక్షుడిగా పగడాల బాలరాజు, ప్రధానకార్యదర్శి ఉపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వరికల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా దంతూరి నర్సయ్య, గంగులు, మేకల రాజు, కోశాధికారిగా పెద్ది గిరీశ్ శ్రీవాస్తవ్, సహాయ కార్యదర్శులుగా నవీన్‌రెడ్డి, కుమార్ రెడ్డి, సలహాదారులుగా బండారి మల్లేశ్, రాధాకిషన్‌రావు, శ్రీరామోజు శంకర్‌చారి, సురేందర్‌రెడ్డి, పురోషోత్తం, అంజయ్య, యువజన కమిటీ ప్రతినిధులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు, డివిజన్ నాయకులకు, కార్యకర్తలు పాల్గొన్నారు. మేయర్, కార్పొరేటర్లు నూతన కమిటీ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

## జోరుగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

కీసర, ఏప్రిల్ 19 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో జోరుగా ప్రచారం జరుగుతుంది. నామినేషన్ల పర్వం ప్రారంభం కావడంతో పార్టీ క్యాడర్‌కు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి తమతమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. మండలంలోని 10 పంచాయతీల్లో బీఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నారు. బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్, కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి కోసం వారి పార్టీల నాయకులు ప్రచారం చేస్తున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## 'రాగిడి' ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 19 : బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని నాగారం మున్సిపాలిటీ నాయకులు అన్నారు. బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం నాగారంలో ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకొని, కేసీఆర్‌కు కానుకగా ఇస్తామన్నారు. బీఆర్ఎస్ క్యాడర్ పటిష్టంగా ఉందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని, ఎంపీ ఎన్నికల్లో ఇది స్పష్టం అవుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అన్నంరాజు లావణ్యశ్రీనివాస్, కౌకుట్ల అనంత్ రెడ్డి, గూడూరు సబితాఆంజనేయులు గౌడ్, కౌకుట్ల మమతా కృష్ణారెడ్డి, కొమురెల్లి అనిసుధాకర్ రెడ్డి, కొట్టె దివ్య దయాకర్ రావు, మోకు రేణుకజగన్‌మోహన్ రెడ్డి, బదనాపురం శ్రీనివాస్, కో - ఆప్షన్ సభ్యుడు అశోక్, రఫియా, జలాల్ పాషా, నాయకులు చిన్నంరాజు సాయినాథ్ గౌడ్, బండారి శ్రీకాంత్ యాదవ్, భాగ్యలక్ష్మీనాగేందర్, అన్నంరాజు, అర్చన సంజీవ, నిమ్మల శ్రీనివాస్, మచ్చ శ్రీనివాస్, గాంధీ, అంజయ్య, పరకాల పెంటయ్య, పైళ్ల మల్లారెడ్డి, అక్బర్‌పాషా, నర్సింహ, విఘ్నేశ్, హరి బాబు పాల్గొన్నారు.

## ఎల్లీ బర్డ్ @ 1.13కోట్లు వసూలు

ఆర్మీ డెంటల్ కాలేజీ అధికారిని పన్ను వసూలుకు సంబంధించిన చెక్కును ఆర్‌వో ప్రభాకర్‌యాదవ్‌కు అందజేస్తున్న దృశ్యం

జవహర్‌నగర్, ఏప్రిల్ 19: జవహర్‌నగర్‌లో ఎల్లీబర్డ్‌కు విశేష స్పందన లభించిందని, ఇంటి పన్నులు చెల్లించి ప్రగతికి సహకరించాలని జవహర్‌నగర్ కార్పొరేషన్ ఆర్‌వో ప్రభాకర్‌యాదవ్ అన్నారు. శుక్రవారం బిట్స్ పిలానీ, ఆర్మీ కాలేజీ, సీఆర్‌పీఎఫ్‌లో కలసి ఒకేరోజు 1.13కోట్లు పన్ను వసూలు అయి రికార్డు సృష్టించింది. ఆర్‌ఓ ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం 5 శాతం రాయితీతో అద్భుతమైన ఆఫర్ పెట్టించి, ఇంటి యజమానులు ఎల్లీబర్డ్‌ను సద్వినియోగం చేసుకోని అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని కోరారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### 22న కాంగ్రెస్ సభ..సీఎం రాక

ఈ నెల 22న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి నామినేషన్ వేయనున్నారు. ఈ సందర్భంగా తూంకుంట మున్సిపాలిటీ అంతాయపల్లిలో సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి రానున్నారు. సభ నిర్వహించే స్థలాన్ని శుక్రవారం ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు ముజియొద్దీన్, తూంకుంట మున్సిపాలిటీ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి కలిసి పరిశీలించారు.

- మేడ్చల్

## చెత్త సేకరణపై అవగాహన

రామంతాపూర్ డివిజన్‌లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

రామంతాపూర్, ఏప్రిల్ 19 : చెత్త సేకరణ విషయమై ఉప్పల్ పారిశుధ్య విభాగం అధికారులు శుక్రవారం ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. రామంతాపూర్ డివిజన్ కామాక్షిపురం, వివేక్‌నగర్ ప్రాంతాల్లో స్వచ్ఛఆటోలకే చెత్త ఇవ్వాలని వివరించారు. ట్రాన్స్‌ఫార్మర్స్, కూడలీల వద్ద చెత్త పారవేయవద్దన్నారు. చెత్త సేకరిస్తున్న ఆటో వారికి యూజర్ చార్జీల క్రింద డబ్బు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో పారిశుధ్య విభాగం హెడ్ చందనాచౌహాన్, రమాదేవి, శ్రీధర్‌రెడ్డి, సుదర్శన్, జవాన్లు దస్తగిరి, మారయ్య, సిద్దిలింగం, ఎస్ఎఫ్‌లు బాబురావు, కిశోర్ కుమార్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తిగ్రూప్ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, చార్లెస్ డార్విన్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు ప్రతినిధులు గొడుగు యాదగిరిరావు, జయప్రకాశ్, జయరాజు, గిరీశ్, బాలు, శ్రీనివాస్‌రావు, ఉన్నికృష్ణన్, భాస్కర్‌రావు, పీబీ చారి, శివరామకృష్ణ, వెంకటసుబ్బయ్య నివాళులర్పించారు.

- చర్లపల్లి

### గంట పాటు వర్షం కురువడంతో..

మేడ్చల్‌లో కూలిన గోడ

మేడ్చల్, ఏప్రిల్ 19 : గంట పాటు వర్షం కురువడంతో జన జీవనానికి ఇబ్బందులు ఎదురైనాయి. సాయంత్రం 4 గంటల ప్రాంతంలో జోరు గాలి ప్రారంభమైంది. గాలికి వాన తోడైంది. క్షణ క్షణానికి వర్షం ఉధృతమైంది. విద్యుత్ తీగలు తెగిపడ్డాయి.. సరఫరాకు అంతరాయం కల్గింది. టెర్రస్ గోడలు కూలిపోయి రేకులు ఎగిరిపోయాయి. రోడ్లపై వాహనాలు నడుపలేని పరిస్థితి ఏర్పడింది. వాహనాలు నిలిచిపోయాయి. చెట్ల కొమ్మలు సైతం విరిగిపోయాయి.

రాఘవేంద్రనగర్ కాలనీలో విద్యుత్ తీగలు తెగి పడటంతో ట్రాన్స్‌ఫార్మర్ పెద్ద శబ్దంతో నిలిచిపోయింది. దాంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఓ ప్రైవేట్ పాఠశాల గోడ కూలి, షెడ్ కూలిపోయే పరిస్థితి ఏర్పడింది. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలో పరిధిలోని సీఎంఆర్ కళాశాల సమీపంలో 33 కేవీ లైన్ గాలి వాన దెబ్బతిన్నది. దీంతో విద్యుత్ సరఫరాలో 3 గంటల పాటు అంతరాయం ఏర్పడింది.

## డీసీఎం వ్యాన్ ఢీ.. కార్పెంటర్ మృతి

మల్కాజిగిరి, ఏప్రిల్ 19 : డీసీఎం వ్యాన్ ఢీ కొట్టి యువకుడు మృతి చెందిన ఘటన మల్కాజిగిరి పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. నవభారత్‌కాలనీలో చెందిన శ్రీకాంత్ (28) కార్పెంటర్ . శుక్రవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ నుంచి నడుచుకుంటూ వెళ్తున్న శ్రీకాంత్‌ను డీసీఎం వ్యాన్ ఢీ కొట్టింది. ప్రమాదంలో అతడు మృతి చెందాడు. డీసీఎం వ్యాన్ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చూరీకి తరలించారు.

## అపార్ట్‌మెంట్‌లో అగ్ని ప్రమాదం..తృటిలో తప్పిన ప్రమాదం

### బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

ప్రమాద వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

అల్వాల్ సర్కిల్ మచ్చబొల్లారం వీబీ సిటీలోని అపార్ట్‌మెంట్‌లో ఎగిసి పడుతున్న మంటలు

మల్కాజిగిరి, ఏప్రిల్ 19: అపార్ట్‌మెంట్‌లో మంటలంటుకున్న ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్ కథనం ప్రకారం.. మచ్చబొల్లారం వీబీ సిటీలోని అపార్ట్‌మెంట్ ఐదో అంతస్తులో జీహెచ్ఎంసీలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న లక్ష్మీకాంత్, భార్య ప్రియాంక దంపతులు నివసిస్తున్నారు. రెండు రోజుల కిందట భార్య ప్రియాంక, కుమారుడితో కలసి ఊరికి వెళ్లారు. శుక్రవారం ఉదయం ఆరు గంటలకు లక్ష్మీకాంత్ ఇంటికి తాళం వేసి డ్యూటీకి వెళ్లాడు. ఉదయం అపార్ట్‌మెంట్‌లో విద్యుదాఘాతంతో అగ్ని ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఇంట్లోని సామాన్లు పూర్తిగా కాలిపోయాయి. అగ్నిమాపక సిబ్బంది వెంటనే వచ్చి మంటలను ఆర్పివేశారు. ప్రమాదం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి బాధితులకు భరోసా ఇచ్చారు. అపార్ట్‌మెంట్‌లో అగ్ని మాపక ఏర్పాట్లు లేక పోవడంతో ప్రమాదం జరిగిందని లక్ష్మీకాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో ఉన్నది.

## కాంగ్రెస్, బీజేపీలది మోసపూరిత హామీలు

పాస్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఓటును అభ్యర్థిస్తున్న ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి

జీడిమెట్ల డివిజన్‌లో కార్యకర్తలతో కలిసి ప్రచార కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్, ఏప్రిల్19: ఢిల్లీ నుంచి వచ్చి హాయ్.. బాయ్ చెప్పే పార్టీల నేతలతో తెలంగాణకు ఒరిగేదేమిలేదని, పార్లమెంట్‌లో తెలంగాణ అభివృద్ధిపై ప్రశ్నించే ఏకైక పార్టీ బీఆర్ఎస్సే అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి జీడిమెట్ల డివిజన్, కొంపల్లి మున్సిపాలిటీలో పార్టీ జరిగిన పార్టీ శ్రేణుల విస్తృతస్థాయి సమావేశాలతో పాటు షాపూర్‌నగర్‌లోని ఎంజేఎస్‌గార్డెన్‌లో పాస్టర్లతో ప్రచార సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ.. కొట్లాడి తెచ్చుకొన్న తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని, ఇప్పుడు ఇక్కడి సంపదను, హక్కులను పూర్తిగా ఢిల్లీకి తాకట్టుపెట్టడానికే బీజేపీ, కాంగ్రెస్‌ల ప్రధాన ఎజెండగా పని చేస్తున్నాయన్నారు. తెగించి కొట్లాడి అభివృద్ధి సాధించే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేలా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, సుభాష్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్‌తోపాటు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, పాస్టర్లు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ సంక్షేమాన్ని మరిచింది: రాగిడి**

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమాన్ని పక్కన పెట్టి ఢిల్లీ చుట్టు చక్కర్లు కొడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకులపై దాడులకు తెగబడేందుకే పని చేస్తుందని మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పెట్టుబడులు, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణంతో హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా మార్చిందన్నారు. సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరించి ఈ ఎన్నికల్లో తనను గెలిపించి అభివృద్ధిని చాటి చెప్పాలని కోరారు.

## విద్యుత్ ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

మల్కాజిగిరి, ఏప్రిల్ 19: విద్యుత్ ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలైన ఘటన మల్కాజిగిరి పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. సాయినగర్‌కు చెందిన విష్ణుసాయి, భవనం మీద క్రికెట్ ఆడుతూ ప్రమాదవశాత్తు హైటెన్షన్ విద్యుత్ తీగలు తగిలి తీవ్రగాయాలైనాయి. వెంటనే కుటుంబ చికిత్స కోసం ప్రైవేట్ దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి..

ఘట్‌కేసర్, ఏప్రిల్ 19: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మరణించాడు. ఈ ఘటన గురువారం రాత్రి పోచారం పోలీస్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సైదులు కథనం ప్రకారం.. సరూర్‌నగర్ పీఎస్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ధనుంజయ కుటుంబ సభ్యులతో కలిసి ఘట్‌కేసర్‌లోని ఓ ఫంక్షన్‌కు హాజరయ్యాడు. తిరిగి బైక్‌పై ఉప్పల్‌లోని తన ఇంటికి వెళ్తుండగా.. అన్నోజిగూడ వద్ద స్విఫ్ట్ కారు వేగంగా వెనుక నుంచి వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ధనుంజయ అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక ఉన్న భార్యా, ఇద్దరు పిల్లలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 వాహనంలో ఘట్‌కేసర్ ప్రభుత్వ దవాఖానకు తరలించి, చికిత్స అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

### ఓటుపై అవగాహన

మియాపూర్, ఏప్రిల్ 19 : ఎన్నికల నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏఆర్‌వో, జడ్సీ స్నేహ శబరీష్ నేతృత్వంలో ప్రధాన కూడళ్లలో శుక్రవారం ఓటు హక్కు వినియోగంపై బ్యానర్లను ప్రదర్శించి వాక్ నిర్వహించారు. ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు

**PUBLIC NOTICE**

The general public are hereby informed that Mr. Gamidi Ramesh S/o. Late. G. Bhaskara Rao is proposing to purchase the below mentioned property by availing a loan facility from my client M/s. Yes Bank Ltd. having its office at Begumpet, Hyderabad. That the said mortgager states that, the original link document pertaining to the property bearing Registered sale deed Nos.3406/2002 dated 05.07.2002 & 3302/1997 dated 28.08,1997 were misplaced by his vendors and the originals of the same are not available for custody of the bank. It is further represented that, the schedule property is not subjected to any encumbrances, mortgages, third party claims (or) private sales, etc. This notice is caused calling for any claims, objections whatsoever. In the event of any such claim/objection etc., they may contact the undersigned in the below mentioned address with all relevant documents within 7 days from the date of publication of this notice. In case, no objections are received, my client will proceed further and accept the mortgage, treating that no claims, objections or disputes on the said property. The claims thereafter if any, shall not be entertained.

**SCHEDULE OF PROPERTY**

All that the Plot bearing No. 54, in survey No. 604, admeasuring 300.0 Sq. yards or 250.8 Sq. meters, in the layout approved HUDA and Commissioner, Kapra Municipality vide proc. No. G1/209/97 dated 04.05.2002, situated at Sri Chakra Enclave, Kapra within the limits of GHMC, Kapra Circle and Kapra Mandal, Medchal-Malkajgiri District (erstwhile Khapra Municipality, Keesara Mandal, Ranga Reddy District) and bounded by:- North: Plot No. 49, South: 30'-0" wide road, East : Plot No. 53, West : Plot No. 55.

Sd/- **K. RAJA GOPAL REDDY,**
& Associate Advocates.
Flat No. 105, Sai Swaroop Apartments,
Lane beside to Hotel Central Park,
Hyderaguda, Hyderabad -29.